**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.25-10-2012న ఉదయం గం.10.00లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/135- విజయవాడ నగరపాలక సంస్థ నందు ది.07-10-2005న ప్రజా ప్రతినిధులచే ఏర్పాటు చేయబడిన కౌన్సిల్ ది.06-10-2010తో 5 సంవత్సరముల కాల పరిమితి ముగిసినందున, ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.425 of M.A & U.D. (Elec.-II) Dept., dt.29-9-2010 నందు నగరపాలక సంస్థ కౌన్సిల్ మరియు స్థాయీ సంఘములకు సంబంధించిన విధులను నిర్వర్తించుటకుగాను కృష్ణా జిల్లా, కలెక్టరు గారిని విజయవాడ నగరపాలక సంస్థకు ప్రత్యేక అధికారిగా ది.07-10-2010 నుండి 6 నెలలు లేదా కొత్తగా ఎన్నిక కాబడిన మెంబర్లు ఆఫీసులో చేరితే, ఏది ముందుగా జరిగితే దానికి లోబడి విధులను నిర్వర్తించుటకుగాను ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసరు నియామకమును పొడిగించుచూ, G.O.Ms.No.119 of M.A & U.D. (Elec.-I) Dept., dt.30-3-2011లో మరియొక 6 నెలలకు, మరలా G.O.Ms. No.453 of M.A & U.D. (Elec.-I) Dept., dt.29-9-2011 లో ది.30-09-2011 నుండి మరియొక 6 నెలలకు, తదుపరి G.O.Ms. No.153 of M.A & U.D. (Elec.-II) Dept., dt.29-3-2012లో మరియొక 6 నెలలు అనగా ది.30-03-2012 నుండి పొడిగించుచూ ఉత్తర్వులను జారీ చేసినారు.

సదరు పైన తెలుపబడిన జి.ఓ.లను సమాచారము మరియు రికార్డుచేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. యం.2-117340/2012).

2/136- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.3, ది.12-01-2011 ఫైనాన్స్ (SMPC) ప్రకారము నగరపాలక సంస్థలో పనిచేయుచున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నెలకు రూ.9,500/-లు చెల్లించు విషయము మరియు వారికి EPF, ESI అమలుచేయు విషయమై తగు నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. సి.6-37104 / 2006).

3/137- విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ నియామకము GO.Ms.No.153 MA & UD (Elec.-II) Dept., dt.29-03-2012 ప్రకారము 6 నెలల కాలపరిమితి ది.29-09-2012తో ముగిసినది.

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ, స్పెషల్ ఆఫీసర్ నియామకమును పొడిగించుచూ ప్రభుత్వము వారు G.O.Ms.No.370 of M.A & U.D. (Elec.-I) Dept., dt.28-9-2012 నందు ది.30-09-2012 నుండి 6 నెలలు లేదా కొత్తగా ఎన్నిక కాబడిన మెంబర్లు పదవిలో చేరితే, ఏది ముందుగా జరిగితే దానికి లోబడి విధులను నిర్వర్తించుటకుగాను ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

సదరు పైన తెలుపబడిన జి.ఓ.ను సమాచారము మరియు రికార్డుచేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి. యం.2-117340/2012).

4/138- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ వాడకము వలన ప్రజారోగ్యమునకు కలుగు నష్టమును గురించి ప్రజలకు తెలియజేసి ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకమును మన విజయవాడ నగరమునందు పూర్తిగా నిషేధించవలసిన ఆవశ్యకత వున్నది. ఎందుచేతననగా ఈ క్యారీ బ్యాగులు వాడిన తరువాత బయట పారవేయుట వలన చెత్తతో కలసి మన వీధి కాలువలలోకి చేరి ముఖ్యముగా జెండా చెట్టు వద్ద, గాంధీ కొండ వద్ద, నైజాం గేటు వద్ద తదితర డ్రైయిన్ల యందు అడ్డుపడి నీటి ప్రవాహము ఆపుచేయుట వలన కాలువలు వీధులలో పొంగి పొర్లుట జరుగుచున్నది. మన నగరమునందు 2009 సంవత్సరమునందు సెప్టెంబరు మాసంలో పై కారణము వలన వన్‌టౌన్ అంతయు మురుగునీటిలో 48 గంటల సేపు ఉండవలసి వచ్చింది. అప్పటి నుంచి కడు జాగ్రత్తలతో కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రము చేయుచున్నప్పటికీ ప్లాస్టిక్ నిషేదము 40 మైక్రాన్‌లకన్నా తక్కువ మందము కల క్యారీ బ్యాగ్‌లపై టాస్క్‌ఫోర్స్ స్క్వాడ్‌ల ద్వారా జరిమానాలు విధించుచున్నను ఈ క్యారీ బ్యాగ్స్ ప్రమాదము పొంచియున్నదనియు, రాష్ట్రమునందు మన విజయవాడ నగరమునకు ప్రత్యేకముగా ఈ ప్రమాదము ఉన్నందువలన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకము మనము పూర్తిగా మైక్రాన్ మందముతో సంబంధములేకుండా నిషేధించవలన ఆవశ్యకత ఉన్నది.

అందుచేత హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ యాక్టు ప్రకారము నిషేధమునకు ముందు బైలా చేయవలసివున్నది. కౌన్సిల్ వారు నగర ప్రజల నుండి ఆరు వారముల సమయంలో ఎట్టి అభ్యంతరములనైనను తెల్పుటకు అవకాశము ఇవ్వవలెనని ఉన్నందున అఫిషియల్ గెజిట్ నందు మరియు లోకల్ డైలీ న్యూస్ పేపర్ నందు కనీసము కార్పోరేషన్ మీటింగ్ దినమునకు ఆరు వారముల ముందు ప్రకటన ఇవ్వవలసి యున్నది. సదరు బైలాను ఆమోదించక ముందు ప్రజల నుంచి వచ్చు అభ్యంతరములుగాని, సూచనలుగాని వ్రాత పూర్వకముగా కమీషనర్ వారికి కనీసము కౌన్సిల్ మీటింగ్ జరుగుటకు పది రోజుల ముందు దరఖాస్తుదారు గాని వానిచే పంపబడిన కన్‌సంట్‌గాని వచ్చిన యెడల వాటిని సదరు కౌన్సిల్ మీటింగ్ నందు పరిగణనలోనికి తీసుకొనవలసిన అవసరము ఉన్నది.

పై విషయములతో కూడిన అంశములను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.ఎఫ్.1-20840 /06).

5/139- శ్రీమతి జి.విజయశాంతి రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్‌లో మెరకవీధి ఎలిమెంటరీ స్కూలు నందు ఎస్.జి.టి.గా పనిచేయుచూ, తన భర్త ఇరిగేషన్ డిపార్టుమెంట్, విజయవాడ నందు జాబ్ చేయుచున్నారని తన పిల్లల ఆలనాపాలన చూచుకొనుటకు తనను దయతో విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు స్పౌస్ కేసు బదిలీగా కాని మ్యూచువల్ బదిలీ కానీ (కేర్ అండ్ షేర్ హైస్కూల్ నందు ఎస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీ బి.మహీధర్ రాజమండ్రి నివాసి అయినందున అతను రాజమండ్రి వెళ్ళుటకు అంగీకరించియున్నారు) చేయవలసినదిగా కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి అర్జీపెట్టియున్నారు. అందుపై కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు సంబంధిత పోస్టు యొక్క ఖాళీలు, కౌన్సిల్ తీర్మానము మరియు ఇతర రిమార్కులు కోరియున్నారు. ఇందుపై తెలియజేయుట ఏమనగా విజయవాడ నగరపాలక సంస్థ నందు 51 SGT పోస్టులు ఖాళీగా ఉన్నవి.

కావున, రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్‌లో మెరకవీధి ఎలిమెంటరీ స్కూల్ నందు ఎస్.జి.టి.గా పనిచేయుచున్న శ్రీమతి జి.విజయశాంతిని విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్‌కు బదిలీపై వచ్చుటకుగాను కౌన్సిల్ వారి నిరభ్యంతరము మంజూరు కొరకు ఉంచబడిన కార్యాలయపు సూచన చదివి వినిపించడమైనది. (ఆర్.సి.కె2-138035/11).

6/140- విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 17 సూపరింటెండెంట్ పోస్టులు కలవు. శ్రీ బి.సంజీవరావు, సూపరింటెండెంట్ ది: 31.08.2012న పదవీ విరమణ చేసినందున ఒక సూపరింటెండెంటు పోస్టు ఖాళీగా ఉన్నది. మరియు ది.30-04-2013వ తేదీన శ్రీ వై.రాజేంద్రప్రసాద్, సూపరింటెండెంటు పదవీ విరమణ చేయవలసి ఉన్నది. కనుక రాబోవు సంవత్సర కాలములో ఏర్పడబోయే ఖాళీలను దృష్టిలో ఉంచుకొని ది.27-07-2012వ తేదీన ప్రకటించిన సీనియర్ అసిస్టెంటులకు సంబంధించిన సాధారణ సీనియారిటీ లిస్టు నుండి రోస్టరు రిజిష్టరులో తెల్పబడిన పాయింట్లు ప్రకారము ఈ క్రింది పేర్కొన బడిన ప్యానల్‌ను ప్రతిపాదించడమైనది.

జి.ఓ.యం.యస్.నెం.2, మరియు 5, తేది.14-02-2003 మరియు ది.09-01-2004 సాంఘిక సంక్షేమ శాఖ వారి ఉత్తర్వుల ననుసరించి యిప్పుడు వున్న 17 సూపరింటెండెంటు పోస్టులకు గాను యస్.సి.కేటగిరిలో ఉండవలసిన 3 పోస్టులకుగాను ఒకరు మాత్రమే యస్.సి.అభ్యర్ధి పనిచేయుచున్నందున అడిక్విసి ప్రకారము మరొక రెండు పోస్టులు కావలసి ఉన్నది. కానీ రోస్టరు పాయింటు ప్రకారము ప్రస్తుతము 24వ రోస్టరు పాయింటు బి.సి.బి., 25వ రోస్టరు పాయింటు యస్.టి., 26వ రోస్టరు పాయింటు ఒ.సి. 27 వ రోస్టరు పాయింటు యస్.సి., సి. గా ఉన్నందున 27వ రోస్టరు పాయింటు వచ్చువరకు యస్.సి.అభ్యర్ధిని భర్తీచేయుటకు వీలుకాదు. కనుక, ఈ క్రింది ప్యానలు నందు 2 యస్.సి.అభ్యర్ధులు ఉండే విధముగా ప్యానలును ఆమోదము కోరుచూ ఉన్న ఆఫీసు సూచనను చదవడమైనది.

| వరుస సంఖ్య | సీనియారిటీ లిస్టులో వరుస క్రమము | ఉద్యోగి పేరు | రిజర్వేషన్ కేటగిరి | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 1 | శ్రీ యం.రాజ్ కుమార్ | BC | |
| 2 | 2 | శ్రీ పి.రామతీర్ధ | OC | |
| 3 | 3 | శ్రీ పి.సంపత్ కుమార్ | BC (C) | |
| 4 | 4 | శ్రీమతి పి.కళ్యాణి | OC | అభియోగములు మోపబడి పెండింగులో కలవు. |
| 5 | 5 | శ్రీ జె.నాగేంద్రరావు | BC | |
| 6 | 6 | శ్రీ సి.వెంకటేశ్వరరావు | BC | |
| 7 | 7 | శ్రీ డి.వెంకటేశ్వరరావు | OC | |
| 8 | 8 | శ్రీ బి.శ్రీనివాసరావు | BC | |
| 9 | 9 | శ్రీ కె.పి.కె.సంధ్య | SC | యస్.సి కేటగిరి నుండి బి.సి.కేటగిరికి మార్పుకోరుతూవున్న అభ్యర్ధన పెండింగులో కలదు. |
| 10 | 10 | శ్రీ ఆర్.వి.మురళీధరరావు | OC | |
| 11 | 11 | శ్రీ జి.ఆంజనేయులు | SC | అభియోగములు మోపబడి పెండింగులో కలవు. |
| 12 | 12 | శ్రీ యం.డి.అస్లాం | OC | |
| 13 | 13 | శ్రీ యం.విజయలక్ష్మి | OC | |
| 14 | 15 | శ్రీ కె.వి.రమణ | OC | |
| 15 | 17 | శ్రీ. యస్.జె.యల్ నరసింహారావు | OC | |
| 16 | 18 | శ్రీ కె.రామమోహనరావు | OC | |
| 17 | 19 | శ్రీ కె.లక్ష్మణరావు | SC | |

**(ఆర్.సి.సి1-38970/93)**

7/141- రాజీవ్‌నగర్‌లో గల మాతా శిశు సంరక్షణ కేంద్రమును మిని జనరల్ ఆసుపత్రిగా నడుపుటకు రాష్ట్ర ప్రభుత్వము వారిచే నడుపబడుచున్న ఆంధ్రప్రదేశ్ వైద్య విదాన పరిషత్తు ఏరియా ఆసుపత్రిగా గుర్తించుచూ కావలసిన వైద్య సిబ్బందిని మరియు పడకలు ఏర్పాటు చేయుట, ఆసుపత్రి నడుపుటకు కావలసిన పరికరములు మరియు ఫర్నిచర్లు వారే సమకూర్చి వారిచే నడుపబడుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా గౌరవనీయులు విజయవాడ సెంట్రల్ నియోజవర్గ శాసన సభ్యులు శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు కోరియున్నారు.

ప్రస్తుతము రాజీవ్‌నగర్ మాతా శిశు సంరక్షణ కేంద్రమునందు కావలసిన మౌళిక సదుపాయములు మరియు స్థలముతో పాటు (సుమారు 450 గజములు) ఈ క్రింది తెలుపబడిన వైద్య సిబ్బంది పనిచేయుచున్నారు.

<u>పర్మనెంటు:</u> ఏ.యన్.యం - 1, ఆయా -4, వాచ్‌మెన్-1, డ్రైవర్-1

<u>కాంట్రాక్టు:</u> యం.బి.బి.యస్. డాక్టర్-1, డెంటిస్ట్-1, స్టాఫ్ నర్సు-1, ఏ.యన్.యం.-1, ల్యాబ్ టెక్నీషియన్-1, ల్యాబ్ అటెండెంట్-1, వాచ్‌మెన్-2, డ్రైవర్-1.

ప్రస్తుతము కొత్తపేటలో నగరపాలక సంస్థచే నడుపబడచున్న షేక్‌రాజా ఆసుపత్రి కూడా కౌన్సిల్ వారి తీర్మానము నెం.69, ది.4-6-2011 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారిచే నిర్వహించబడుచున్న ఆంధ్రప్రదేశ్ వైద్య విదాన పరిషత్తు వారికి అప్పగించు విషయముగా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడుచున్నవి.

రాజీవ్‌నగర్ ఏరియా మొత్తము చుట్టు ప్రక్కల ప్రాంతములన్నియు ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకొనుచున్నారు. అందువలన రాజీవ్‌నగర్ నందు గల మాతా శిశు సంరక్షణ కేంద్రము మౌళిక సదుపాయములు మరియు సిబ్బందితో సహా మిని జనరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేయుటకు ఆంధ్రప్రదేశ్ వైద్య విదాన పరిషత్తు వారికి అప్పగించు విషయముగా కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.F1-109049/2010)

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

శ్రీ బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ వారి నుండి.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.25-10-2012న జరిగిన కౌన్సిల్ తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

## ది.25-10-2012 న జరిగిన కౌన్సిల్ తీర్మానములు

1/135 - రికార్డు చేయడమైనది.

2/136 - ఆమోదించడమైనది.

3/137 - రికార్డు చేయడమైనది.

4/138 - పూర్వాపరాలను క్షుణ్ణముగా పరిశీలించి ప్రజల అభిప్రాయములను ఒక కమిటీ ద్వారా స్వీకరించి అభ్యంతరములను, సూచనలను పరిగణలోనికి తీసుకొని మరియు పూర్తిగా ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించినట్లయితే ప్రత్యామ్నాయముగా ఏర్పాట్లు చేసుకొనుటకు తగినంత సమయము ఇచ్చి మరియు ప్లాస్టిక్ విక్రయములపై ఆధారపడి విక్రయించుచున్న కార్మికులను కూడా పరిగణలోనికి తీసుకొని తగు చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే ఆమోదించుటకు తీర్మానించడమైనది.

5/139 నుండి
7/141 వరకు - ఆమోదించడమైనది.

సం./- బి.వి.ఎస్. నాగరాజు,
అక్కౌంటెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- డా.బుద్ధ ప్రకాష్ యం.జ్యోతి,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.